# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

7.9.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 86 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# పులకించిన భక్తజనం

శోభాయమానంగా నిమజ్జనోత్సవం

ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ

మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జనం పూర్తి



**హైదరాబాద్ :** వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని

మిగతా 2 లో

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన ముఖ్యమంత్రి

భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



02



# దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు ఈసీ ప్రణాళిక

బీహార్‌లో ఇటీవల ఓటరు జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన ఎన్నికల సంఘం, ఇప్పుడు దేశవ్యాప్తంగా చేపట్టాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రతినిధులతో దేశవ్యాప్త అమలుకు సంబంధించిన సంసిద్ధతపై చర్చించనుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు శనివారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు వచ్చే వారం రాష్ట్ర ప్రతినిధులతో చర్చించనున్నట్లు చెప్పారు.

- ఈ నెల 10న రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో కీలక సమావేశం
- ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాల క్షుణ్ణమైన పరిశీలన
- అక్రమ వలసదారులను జాబితా నుంచి తొలగించడమే ప్రధాన లక్ష్యం
- బీహార్ తరహాలోనే దేశమంతటా అమలుకు సన్నాహాలు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) భారీ కసరత్తుకు శ్రీకారం చుట్టింది. బీహార్‌లో చేపట్టిన తరహాలోనే 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని దేశమంతటా అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ కీలక


మిగతా 4 లో



# ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

## కేటీఆర్, హరీశ్‌రావులతో మంతనాలు

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది.



ఉద్యమం కాలం నుంచి నేటి వరకు

## నా ప్రస్థానం తెరిచిన పుస్తకం

మాజీ మంత్రి హరీష్ ఆసక్తికర వ్యాఖ్యలు

02

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

2



# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు



కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**వనపర్తి :** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల

మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## చర్లపల్లిలో మాదకద్రవ్యాల తయారు ఫ్యాక్టరీ

నిఘావేసి పట్టుకున్న పోలీసులు

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మె ఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు.



02

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

అపోలోకు తరలించి చికిత్స



03



## ముంబైలో ఉగ్ర బెదరింపులు

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

.. వివరాలు 2లో

# పులకించిన భక్తజనం



మొదటి పేజీ తరువాయి

చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె- లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు- అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.



## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

మొదటి పేజీ తరువాయి

రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

### ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

### మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**నిజామాబాద్ :** యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

## చర్లపల్లిలో మాదకద్రవ్యాల తయారు ఫ్యాక్టరీ

**హైదరాబాద్ :** పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మెఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు రూ.12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ పోలీసులు కొన్నా ళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు- రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు- పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.



## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

### ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన ముఖ్యమంత్రి

### భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



**హైదరాబాద్ :** హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు- పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

### ఆరేళ్లుగా లడ్డూ కోసం యత్నిస్తున్న దశరథ గౌడ్



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ- సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. లడ్డూవేలం తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

## శోభాయాత్రలో అపశృతి

### డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన వ్యక్తి

**నారాయణపేట :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నృత్యం చేస్తూనే ఓ వ్యక్తి కుప్పకూలాడు. నారాయణపేట పురపాలికలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందాడు. నిమజ్జన ఉత్సవాల్లో డ్యాన్స్ చేస్తూ పడిపోయాడు. విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సీపీఆర్ చేసి.. స్థానికుల సాయంతో ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే శేఖర్ మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## సజావుగా వినాయక విగ్రహాల నిమజ్జనం

### నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్,సెప్టెంబర్6 :** వినాయక విగ్రహాల నిమజ్జనం నిరాటంకంగా కొనసాగుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. కీలకమైన ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల నిమజ్జనం సజావుగా పూర్తయిందన్నారు. విగ్రహాల వాహనాలన్నీ రోడ్లపై క్యూలైన్‌లో వస్తున్నాయన్నారు. చిన్న చిన్న శోభాయాత్రలను ప్రధాన విగ్రహాలతో కలిసి పంపిస్తున్నట్లు- చెప్పారు. నిమజ్జనాల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రధాన మానిటరింగ్ కేంద్రం నుంచి పరిశీలిస్తున్నట్లు- చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు మాకు చక్కగా సహకరిస్తున్నారు. వాహనాలన్నీ రాత్రి 11లోపు ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయని భావిస్తున్నాం. శోభాయాత్రలో డీజేలు వాడకుండా చర్యలు తీసుకున్నాం. రేపు ఉదయంలోపు నిమజ్జనాలు పూర్తవుతాయని భావిస్తున్నాం. రేపు ఆదివారం కాబట్టి ట్రాఫిక్ ఇబ్బందులు రావని భావిస్తున్నాం. రికార్డుల ప్రకారం.. ఇప్పటి వరకు 12,030 విగ్రహాలు నిమజ్జనమయ్యాయి. ఇంకా 4,500 పెద్ద విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉంది. నిమజ్జనోత్సవంలో ఈసారి ఐటీ- అప్లికేషన్‌తో పాటు- శోభాయాత్రల కవరేజ్‌కు 9 డ్రోన్లు వినియోగించాం' అని సీవీ ఆనంద్ తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 7 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

## కేటీఆర్, హరీష్‌రావులతో మంతనాలు



**గజ్వేల్ :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు- చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు.

తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

### ఉద్యమం కాలం నుంచి నేటి వరకు నా ప్రస్థానం తెరిచిన పుస్తకం

#### మాజీ మంత్రి హరీష్ ఆసక్తికర వ్యా ఖ్యలు

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ క ల్వకుంట్ల కవిత వివాదాస్పద వ్యా ఖ్యలపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మె ల్యే తన్నీరు హరీష్ రావు త న దైన శైలిలో పరోక్షంగా స్పందించా రు. ఉద్యమం నుంచి 25 ఏండ్లుగా తన ప్రస్థానం తెరిచిన పుస్తకమని వ్యాఖ్యానించారు. లండన్ పర్యట న ముగించుకుని హైదరాబాద్ చే రుకున్న ఆయన శనివారం శంషా బాద్ ఎయిర్పోర్ట్ వద్ద మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు మీడి యాతో చేసిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే. నా రాజకీయ జీవితం యావత్తు తె రిచిన పుస్తకం. రాష్ట్ర సాధనలో నా నిబద్ధత అందరికీ తెలుసు.ఇటీవల కాలంలో నాపై, పార్టీపై కొందరు దు ష్ప్రచారం చేస్తున్నా రు. ఎందుకు చేశారో ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు చేశారో వారికే తెలియాలి. ఎవరో అ బద్ధాలు మాట్లాడినంత మాత్రాన అ వి నిజాలు అయి-ంపోవు. నాపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలే స్తున్న. కేసీఆర్ గత పదేండ్లుగా ని ర్మించిన ఒక్కో వ్యవస్థను సీఎం రే వంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నరు. రా ష్ట్రంలో ఓ వైపు రైతులు యూరి యా కొరతతో ఇబ్బంది పడుతుంటే ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మంచివి కావు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెర వేర్చడమే మా ముందున్న కర్తవ్యం. ద్రోహుల చేతుల్లో నుంచి ఈ రా ష్ట్రాన్ని కాపాడుకునే విషయంలో మా దృష్టి అంత ఉంటుంది. మేం రాష్ట్ర సాధనకు పోరాటం చేసిన వాళ్లం. రాష్ట్రాన్ని కాపాడుకోవ డం లో బాధ్యత కలిగిన వాళ్లం. అం దు వల్ల మా సమయాన్ని దాని పైనే వె చ్చిస్తం. కేసీఆర్ నాయకత్వంలో తి రిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలో తెచ్చుకొని ప్రజలు పడుతున్న కష్టా లను తొలగించడానికి అందరం కలి సికట్టుగా ముందుకు సాగుతమని మరో మారు స్పష్టంచేశారు.

# ముగ్గురు మంత్రులున్నా ఇక్కట్లే

## రైతులకు యూరియా అందించడంలో విఫలం

## మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్



**కరీంనగర్ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగానికి యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్టార్ హోటల్‌లోనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తు , సహనం నశించి ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను ఒప్పించి ఉమ్మడిజిల్లాకు సరిపోయే రీతిలో యూరియాను తెప్పించడంలో జిల్లా మంత్రులు ఫెయిల్ అయ్యారని విమర్శించారు. మంత్రులు జిల్లాను వదిలి హైదరాబాద్ హోటల్‌లో సమావేశాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. యూరియాను అడిగితే కేంద్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని మంత్రులు విఫల సమాధానం చెబుతున్నారని వెల్లడించారు. నెల రోజులుగా రైతులు సాగు పనులు వదిలి, కోడికూయక ముందే సహకార సంఘాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. అయినా దొరకక తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారని మాజీ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతకు పరిష్కరించాలన్న సోయి పాలకులకు లేకుండా పోయిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరతను తీర్చడానికి మంత్రులు చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

# కవిత ఓ కొరివి దయ్యం

## మంత్రి జూపల్లి విమర్శలు



**జోగులాంబ గద్వాల,సెప్టెంబర్6 :** మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్న కవిత కూడా ఓ కొరివి దయ్యం అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో 2-ఇఐఔ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి



## గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం :** ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం???దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటు-లో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ ఎ÷-లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి -జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను


సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఛైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హోటల్ లాకర్ నుంచి 60 లక్షల నగదు చోరీ

## లాకర్ పగులగొట్టి దోచుకున్న దుండగులు

**మిర్యాలగూడ :** ఓ హోటల్లోని లాకర్‌లో భద్రపరిచిన రూ.60 లక్షలకు పైగా నగదును దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శనివారం వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హోటల్ వైష్ణవి గ్రాండ్ నిర్వాహకులు గత కొద్ది రోజులుగా తమ వ్యాపారాల ద్వారా వచ్చిన నగదును హోటల్ మొదటి అంతస్తులోని లాకర్‌లో భద్రపరిచారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఓ దుండగుడు హోటల్‌లోకి ప్రవేశించి.. గది తలుపులు, లాకర్ తాళం పగులగొట్టి నగదు తీసుకెళ్లినట్టు- నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్లూస్ టీ-మ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు- డీఎస్పీ తెలిపారు. ఒకే వ్యక్తి చోరీకి పాల్పడినట్లు- సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించామని తెలిపారు. విచారణ వేగవంతం చేశామని, త్వరలోనే నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

# పాక్‌లో వినాయక నిమజ్జనాలు



**కరాచీ :** మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్రహాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరియా అంటూ సాంప్రదాయ ధోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.ఈ వైరల్ వీడియోను కేవలం మూడు రోజుల్లోనే కోట్ల మంది వీక్షించారు. 14 లక్షల మందికి పైగా ఈ వీడియోను లైక్ చేసి తమ స్పందనలను తెలియజేశారు. అన్ని ధర్మాలకు చోటివ్వడం మానవ ధర్మం అని ఒకరు కామెంట్ చేశారు. పాకిస్థాన్‌లోని వినాయకుడి విగ్రహం ఎలా దొరికింది అంటూ ఒకరు ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో ఇలా చేయాలంటే చాలా ధైర్యం కావాలని మరొకరు కామెంట్ చేశారు.

# సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

## అపోలోకు తరలించి చికిత్స



**హైదరాబాద్ :** సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు- వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

4 కరీంనగర్ ఆదివారం 7 సెప్టెంబర్ 2025


# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు



**న్యూఢిల్లీ:** జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ– తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారిం చి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు– చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు– తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ– కొత్త రేట్లు– సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.



## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

### పలు అంశాలపై కీలక చర్చ

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్ర మోడీ భేటీ అయ్యారు. ఈ సాయంత్రం ఢిల్లీలోని ఆమె అధికారిక నివాసంలో రాష్ట్రప తితో ప్రధాని సమావేశమై పలు కీలక అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. జపాన్, చైనా పర్యటన నుండి ప్రధాని మోడీ తిరిగి వచ్చిన రోజుల తర్వాత ఈ సమావేశం జరుగుతుంది. ఆయన టియాంజిన్లో జరిగిన షాంఘై సహకార సంస్థ యొక్క 25వ సమావే శంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన చైనా అధ్య క్షుడు జి జిన్పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్లతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రపతి, ప్రధాని మధ్య జరుగు తున్న ఈ భేటీ ప్రత్యేకతను సంతరించుకుంది.

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమం అమలు, విధివిధానాలపై చర్చించేందుకు ఈ నెల 10న అన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో (సీఈఓలు) ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈఓలతో నిర్వహిస్తున్న మూడో కీలక సమావేశం ఇది. ముఖ్యంగా 2026లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితాను 100 శాతం కచ్చితత్వంతో, పారదర్శకంగా తీర్చిదిద్దాలని ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా ఈ సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల బీహార్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల నుంచి విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియను మరింత పకడ్బందీగా, పక్షపాతరహితంగా నిర్వహించేందుకు ఈసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా బంగ్లాదేశ్, మయన్మార్ వంటి దేశాల నుంచి వలస వచ్చి అక్రమంగా ఓటరు జాబితాల్లో చేరిన వారిని గుర్తించి తొలగించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడటంతో పాటు, బోగస్ ఓట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ఈసీ భావిస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాల పూర్తి సహకారం అత్యంత అవసరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ :** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు. మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా–ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు– చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ అతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్‌తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు– పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ–మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు



**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు– మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు– ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు– భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

### ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

**న్యూఢిల్లీ:** అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయి–ంతే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు–ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్–మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు– తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

### కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో ఆరుగురు దుర్మరణం

**గాంధీనగర్:** గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మహల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు– ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జరగడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు–ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్నిమాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించినట్లు– నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

### కోటి రూపాయల కలశం తస్కరణ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ–వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొ–ంత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పు డు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్స్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దు–స్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు– నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు.

## ముంబైలో ఉగ్ర బెదిరింపులు

### నిందితుడిని పట్టుకున్న పోలీసులు

### స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

**ముంబయి:** దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు–దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్వినీ కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు– నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు– వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మ–రణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో –క్రై–మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ––టె–్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

# క్యాన్సర్ నుంచి డయాబెటిస్ వరకు..

## మందులపై జీఎస్టీ తగ్గింపు వల్ల లాభపడే వారు వీరే!



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయంతో అనేక ముఖ్యమైన ఔషధాలపై జీఎస్టీ తగ్గనుంది. దీని వల్ల అత్యవసరమైన మందుల ధరలు తగ్గి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ నిర్ణయం బిగ్ రిలీఫ్ ఇవ్వనుంది.

క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది. మందులు, ఇంజెక్షన్లు, ట్రీట్‌మెంట్ ఇలా ప్రతిదీ లక్షల రూపాయలు ఖర్చవుతుంది. అయితే, ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం, క్యాన్సర్ మందులపై జీఎస్టీ పూర్తిగా తీసివేశారు. ముందుగా ఈ మందులపై 12% పన్ను ఉండేది. ఇప్పుడు అవి సున్నా జీఎస్టీతో అందుబాటులో ఉండనున్నాయి. ఈ జాబితాలో అస్కిమినిబ్, మెపోలిజుమాబ్, పెగిలేటెడ్ లిపోసోమల్ ఇరినోటెకాన్, డరాటుముమాబ్, అగల్సిడేస్ ఆల్ఫా, అలిరోకుమాబ్, ఎవోలోకుమాబ్ మొదలైన అనేక తీవ్రమైన వ్యాధులకు మందులు ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందులు ఉన్నాయి. వీటి ధర చాలా ఎక్కువగా ఉండగా పన్ను తొలగింపు వాటి ధరలను నేరుగా తగ్గిస్తుంది. ఇది క్యాన్సర్ రోగులకు ఊరటనిస్తుంది. ఈ నిర్ణయం వల్ల బాధితులకు ప్రతినెలా వేల రూపాయలు ఆదా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ మందులు దీర్ఘకాలం పాటు అవసరం అవుతాయి.

**ఇతర మందులపై కూడా పన్ను తగ్గింపు**

కేవలం క్యాన్సర్ మందులే కాకుండా, తరచుగా వాడే ఇతర ఔషధాలపై కూడా జీఎస్టీ తగ్గనుంది. గతంలో 18% పన్ను ఉన్న డయాబెటిస్, గుండె సంబంధిత మందులు, ఇన్సులిన్, బీపీ మందులు, పరీక్షా కిట్లు వంటివి ఇప్పుడు కేవలం 5% జీఎస్టీతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల ప్రతి రోజూ మందులు వాడే లక్షలాది మంది రోగులకు ప్రయోజనం కలుగనుంది. మందుల ధరలు తక్కువై, ఎక్కువమంది వాటిని కొనుగోలు చేసి ఉపయోగించే అవకాశం ఉంటుంది. చికిత్సను మధ్యలో నిలిపివేయాల్సిన పరిస్థితులు తగ్గిపోతాయి.






# లక్ష్మణ ఫలాన్ని మీరెప్పుడైనా తిన్నారా..?

## దీన్ని తింటే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో తెలుసా..?

ఈ సీజన్‌లో వచ్చే సీతాఫలాల గురించి అందరికీ తెలిసిందే. ఈ పండ్లను తింటే ఎన్నో లాభాలు పొందవచ్చన్న విషయం కూడా అందరికీ తెలుసు. ఈ పండ్లు ఎంతో తియ్యగా ఉంటాయి. కనుక చాలా మంది వీటిని తినేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే మీకు తెలుసా..? లక్ష్మణ ఫలం కూడా ఉంటుందని. అవును, దీన్నే సోర్‌సోప్ లేదా గువానాబనా అని కూడా పిలుస్తారు. లక్ష్మణ ఫలం కూడా తియ్యని రుచిని కలిగి ఉంటుంది. కానీ కాస్త దోరగా ఉన్న పండ్లను తింటే పులుపుగా అనిపిస్తాయి. లక్ష్మణ ఫలం ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. లక్ష్మణ ఫలాన్ని ఆయుర్వేదంలో ఎంతో కాలం నుంచి ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ పండ్లను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

లక్ష్మణ ఫలంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. లక్ష్మణ ఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

లక్ష్మణ ఫలంలో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో



ఉంటుంది. ఈ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గుండె కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు. లక్ష్మణ ఫలంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాల కారణంగా ఈ పండ్లను తింటే శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్య నుంచి బయట పడవచ్చు.

**యాంటీ క్యాన్సర్ గుణాలు..**

లక్ష్మణ ఫలాల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. ఈ పండ్లలో ఉండే పలు సమ్మేళనాలు మన శరీరంలో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని వారు గుర్తించారు. దీనిపై సైంటిస్టులు ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాన్సర్‌కు ఈ పండ్లలోని సమ్మేళనాలను చికిత్సగా కూడా ఉపయోగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇలా లక్ష్మణ ఫలాన్ని తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే లక్ష్మణ ఫలాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఔషధంగానే ఉపయోగిస్తారు. దీన్ని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గుతాయని, వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని, నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుందని, మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుందని చాలా మంది ఈ పండ్లను తరచూ తింటుంటారు.

## రోజూ తేనెలో బాదంపప్పును

# నానబెట్టి తిని చూడండి..

## జరిగే అద్భుతాలు మీకే తెలుస్తాయి



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే చాలా మంది వివిధ రకాల నట్స్, విత్తనాలను రోజూ తింటుంటారు. ఇక చాలా మంది తినే నట్స్‌లో బాదం పప్పు మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు. బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తింటుంటారు. బాదంపప్పును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి అనేక పోషకాలను ఇది అందిస్తుంది. పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తుంది. అయితే బాదంపప్పును తేనెలో నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బాదంపప్పును కొన్ని గంటల పాటు తేనెలో ఉంచి ఆ తరువాత తినాలి. ఉదయం ఈ పప్పును తేనెలో నానబెడితే సాయంత్రం సమయంలో స్నాక్స్ లాగా తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**

తేనెలో నానబెట్టిన బాదంపప్పును తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, విటమిన్ ఇ అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఈ మిశ్రమంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరం అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు సమతూకంలో లభిస్తాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**మెదడు చురుకుదనానికి..**

బాదంపప్పు, తేనె మిశ్రమం బ్రెయిన్ ఫుడ్‌లా పనిచేస్తుంది. ఈ రెండింటినీ కలిపి రోజూ తింటే మెదడు చురుగ్గా మారి యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు రెండూ ఒకేసారి లభిస్తాయి కనుక మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు సమస్య తగ్గుతుంది. ఈ మిశ్రమంలో ఉండే సహజసిద్ధమైన చక్కెరలు మెదడుకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. అలాగే మెదడులో ఉండే కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. తేనెలో నానబెట్టిన బాదంపప్పులను తినడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఇ అధికంగా లభించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో చర్మం తన సహజసిద్ధమైన సాగే గుణాన్ని పొందుతుంది. దీని వల్ల చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. చర్మ కణాలకు నష్టం జరగకుండా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**జీర్ణ వ్యవస్థకు..**

తేనె, బాదంపప్పు మిశ్రమం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ మిశ్రమం ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, అజీర్తి తగ్గిపోతాయి. తేనె, బాదంపప్పు రెండింటిలోనూ జింక్, విటమిన్ ఇ, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ మిశ్రమాన్ని తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ మిశ్రమం సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా తేనె, బాదంపప్పు మిశ్రమాన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తినండి..

# షుగర్ లెవల్స్ దెబ్బకు తగ్గుతాయి..!

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది ప్రజలు డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే డయాబెటిస్ వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమై జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. రాత్రిపూట ఆలస్యంగా నిద్రించడం, ఆలస్యంగా భోజనం చేయడం, అతిగా తినడం, జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవడం, రోజూ గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం.. ఇవన్నీ డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతున్నాయి. ముఖ్యంగా ఇలాంటి జీవన విధానం వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. అయితే డయాబెటిస్ సమస్య ఉన్నవారు వైద్యులు ఇచ్చే మందులను నిరంతరం వాడడంతో పాటు రోజువారి ఆహారంలో పలు మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను రోజూ తినడం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**బెర్రీలు..**

బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ సులభంగా నియంత్రణలో ఉంటుంది. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలు, బ్లాక్ బెర్రీలను రోజూ తినవచ్చు. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. అలాగే ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్ పెరగకుండా చూస్తాయి. కనుక ఆయా బెర్రీలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చెర్రీ పండ్లను తింటున్నా కూడా షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. చెర్రీ పండ్లు అంటే తియ్యగా ఉంటాయని, వీటిని తినకూడదని షుగర్ వ్యాధి గ్రస్తులు భావిస్తారు. కానీ అందులో నిజం లేదు. చెర్రీ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పైగా వీటిల్లో యాంటీ



ఆక్సిడెంట్లు, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి షుగర్‌ను అదుపు చేసేందుకు సహాయం చేస్తాయి. కనుక చెర్రీ పండ్లను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవచ్చు.

**యాపిల్..**

యాపిల్ పండును రోజుకు ఒకటి తింటుంటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఒక మీడియం సైజ్ యాపిల్‌లో మనకు కావల్సిన ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు యాపిల్ పండ్లను తింటే ఉపయోగం ఉంటుంది. పియర్ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉండడంతోపాటు వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. పియర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి డయాబెటిస్‌ను అదుపు చేస్తాయి.

**విటమిన్ సి పండ్లు..**

పీచ్ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటున్నా మేలు జరుగుతుంది. పీచ్ పండ్లు చాలా జ్యూసీగా ఎంతో టేస్టీగా కూడా ఉంటాయి. ఒక మీడియం సైజ్ పీచ్ పండులో ఫైబర్, విటమిన్ సి, ఎ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తాయి. ఈ పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువే. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తినడం ద్వారా లాభం పొందవచ్చు. సిట్రస్ జాతికి చెందిన పండ్లు కూడా షుగర్ వ్యాధి గ్రస్తులకు మేలు చేస్తాయి. ఈ పండ్లలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఈ పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటుంటే షుగర్ వ్యాధిగ్రస్తులకు మేలు జరుగుతుంది. నారింజ, నిమ్మ వంటివి సిట్రస్ పండ్ల జాబితాకు చెందుతాయి. అలాగే అవకాడోలు, కివి పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..
6 కరీంనగర్ ఆదివారం 7 సెప్టెంబర్ 2025





# వినాయకా.. వీడ్కోలిక!



## వచ్చే ఏడాది మళ్లీ కలుద్దాం

### వైభవంగా నిమజ్జనోత్సవాలు
### ఉన్నంతలో ఉండ్రాలయ్యకు ఘనమైన సేవలు
### నవరాత్రులూ పిల్లలూ..దేవుడికి కుదిరిన దోస్తీ..
### వీడలేక వీడలేక వీడ్కోలు

నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

**వినాయక నవరాత్రులు అంటే ఒక ఉత్సాహం.. ఒక సందడి.. సంస్కృతి, సంప్రదాయాల కలయిక. ఇంటింటా, వీధివీధి పూలతో, లైటింగ్‌లతో కళకళలాడుతుంది. ఆటలు, పాటలు, నృత్యాలు, ముగ్గులు, అన్నదానాలు – అన్నీ కలగలిసి పండుగను మరింత వైభవవంతం చేస్తాయి. సమాజంలోని ప్రతి వర్గం ఒక చోట కలిసే వేదికగా గణేశ్ నవరాత్రులు నిలుస్తాయి. నిజానికి ఈ పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక.**



### దేవుడు దివి నుంచి భువికి దిగివచ్చే వేళ..

ప్రతి ఏడాది ఈ కాలం రాగానే 'దివి నుంచి భువికి దిగివచ్చే దేవుడు' అనే అభిప్రాయంతో గణపతిని ఇంటికి ఆహ్వానిస్తారు. గణపతి విగ్రహాల రూపంలో భక్తుల ఇంటి గడప దాటి లోపలికి అడుగుపెడతాడు. ఆ క్షణం నుంచి కుటుంబం మొత్తం ఆనందంలో మునిగిపోతుంది.



### చిన్నారులతో ప్రత్యేక బంధం

గణపయ్యతో చిన్నారులకున్న అనుబంధం చెప్పలేనిది. ఇంటి పెద్దలు పూజలు చేస్తుంటే.. పిల్లలు గణపయ్యతో ఆటలు ఆడుకుంటారు. గణపయ్య చుట్టూ తిరుగుతూ తామే అన్నీ చేసేస్తారు. పక్కింటి పిల్లలతో కలిసి గణపయ్య ముందు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, బుడతలు పండుగను మరింత ఉత్సాహంగా మార్చేస్తారు.

### నవరాత్రులు - ఉత్సవాల పర్వం

గణపతి నవరాత్రులు అంటే కేవలం పూజలకే పరిమితం కాదు. కాలనీల్లో, వీధులలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. హారతి పోటీలు, ముగ్గుల పోటీలు, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడా పోటీలు కూడా నిర్వహించడం ఇప్పుడు ఆనవాయితీగా మారింది. సమాజంలోని ప్రతి ఒక్కరికి ఇందులో పాల్గొనే అవకాశం దొరుకుతుంది.

### మాటలకందని అన్నదాన ప్రసాదం

ఈ నవరాత్రులలో అన్నదానం ఒక ముఖ్యమైన భాగం. ఎవరికి సాధ్యమైతే వారు అన్నదానం చేస్తారు. దరిద్రులు, ధనవంతులు అన్న తేడా లేకుండా అందరూ కూర్చొని అన్నం పంచుకుంటారు. పేద, ధనవంతుడు అనే తేడా చెరిపివేస్తూ గణపయ్య అన్నదానంలో అందరినీ ఒకే తాటిపైకి తెస్తాడు.

### వీడ్కోలు క్షణం - కన్నీటి కదలిక

కానీ.. చివరి రోజైన నిమజ్జన సమయానికే అసలు భావోద్వేగం మొదలవుతుంది. ఒక వారం పాటు ఇంటికి వచ్చిన గణపయ్యను వీడ్కోలు చెప్పడం అంత సులభం కాదు. చిన్నారుల కన్నీళ్లు కట్టలు తెంచుతాయి. 'గణపయ్యా, మళ్లీ త్వరగా రావాలి' అని వేడుకుంటారు. ఇంటి పెద్దలు కూడా హృదయం భారమైపోతుంది. గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి నదిలో నిమజ్జనం చేసే క్షణం అందరికీ ఒక పెద్ద పరీక్షలా మారుతుంది.

### సంస్కృతి-సంప్రదాయాల పునరావృతం

ప్రతి ఏడాది ఇదే కథ పునరావృతమవుతుంది. గణపయ్య వచ్చి.. పల్లెలో, పట్టణంలో ఆనందాన్ని పంచి.. సమాజంలో ఐక్యతను పెంచి.. మళ్లీ బయలుదేరతాడు. ఈ పండుగ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు.. మన సంస్కృతి, మన విలువల పునరావృతం.

### ఒక సంవత్సరం ఎదురుచూపులు

గణపయ్య నిమజ్జనం అయిన క్షణం నుంచే మళ్లీ వచ్చే ఏడాది ఉత్సవాల కోసం ఎదురుచూపులు మొదలవుతాయి. పండుగలో ఏర్పడిన కలయికలు, స్నేహబంధాలు, ఆనంద క్షణాలు %–% అవన్నీ మనసులో నిలిచిపోతాయి. గణపయ్య మరోసారి దివి నుంచి భువికి దిగివచ్చే రోజు కోసం పిల్లలూ, పెద్దలూ ఓపికగా ఎదురుచూస్తారు. ఇలానే గణేశ్ నవరాత్రులు ప్రతి సంవత్సరం మన గుండెల్లో ఆనందం నింపుతూ, చివరికి వీడ్కోలు క్షణంలో కన్నీటి తడిని మిగులుస్తూ మన సంస్కృతిలో చెరగని జ్ఞాపకాలుగా నిలుస్తాయి.













# ఆసియా కప్‌లో భారత్ రికార్డులు



## ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి..

2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. మరో మూడు రోజుల్లోనే ఈ మినీ టోర్నమెంట్‌కు తెర లేవనుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 09న ప్రారంభమై, ఇదే నెల 28న ముగుస్తుంది. అయితే 1984లో ప్రారంభమైన ఈ టోర్నీ సక్సెస్‌ఫుల్‌గా 16ఎడిషన్లు పూర్తి చేసుకుంది. ఇక 17వ ఎడిషన్‌కు సర్వం సిద్ధమైంది. ఈ టోర్నీలో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది. అయితే మినీ వరల్డ్‌కప్‌గా పిలుచుకునే ఈ ఆసియా కప్‌లో భారత్‌దే పూర్తి డామినేషన్ ఉంది. ఈ టోర్నీ ప్రారంభం నుంచి చివరి ఎడిషన్ (2023) దాకా అనేకసార్లు టీమ్ఇండియా ఆధిపత్యం ప్రదర్శించింది. గడిచిన కొన్నేళ్లలో అనేక రికార్డులు నెలకొల్పింది. ఆయా రికార్డులు ఇప్పటివరకు అసలు బ్రేక్ అవ్వలేదు.ఆసియా కప్‌లో భారత్ అత్యధిక సార్లు ఛాంపియన్‌గా నిలిచిన జట్టుగా కొనసాగుతోంది. హిస్టరీలో ఏకంగా 11సార్లు ఫైనల్‌కు చేరిన భారత్, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు టైటిల్ నెగ్గింది. మరే ఇతర జట్టు కూడా ఇన్నిసార్లు ఛాంపియన్‌గా నిలవలేదు. భారత్ తర్వాత అత్యధికంగా శ్రీలంక ఆరుసార్లు టైటిల్ సాధించింది. ఇక ఈసారి కూడా టీమ్ఇండియా టైటిల్ ఫేవరెట్?గా బరిలోకి దిగుతోంది.16ఎడిషన్ల ఆసియా కప్ చరిత్రలో ఈ టైటిల్?ను వరుసగా మూడుసార్లు గెలుచుకున్న రికార్డు భారత్ పేరిటే ఉంది. టీమ్ఇండియా 1988, 1991, 1995 ఎడిషన్లలో వంసగా మూడుసార్లు ఛాంపియన్?గా నిలిచింది. 2004, 2008 వరుసగా రెండుసార్లు శ్రీలంక టైటిల్ నెగ్గింది. కానీ హ్యాట్రిక్ కొట్టలేకపోయింది. టీమ్ఇండియా కూడా 2016, 2018లో రెండుసార్లు గెలిచింది. కానీ, 2022 లో ఓడిపోవడంతో రెండోసారి హ్యాట్రిక్ కొట్టే ఛాన్స్ మిస్ అయ్యింది.ఈ టోర్నీ ఫైనల్?లో అతి తక్కువ బంతుల్లోనే మ్యాచ్? నెగ్గిన ఘనత టీమ్ఇండియాది. 2023 ఎడిషన్ టోర్నీలో భారత్ ఈ ఫీట్ నమోదు చేసింది. ఇందులో శ్రీలంకను ఎదుర్కొన్న భారత్ కేవలం 37 బంతుల్లోనే (6.1 ఓవర్లు) వికెట్ కోల్పోకుండా నెగ్గింది. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకే ఆలౌటైంది. మహ్మద్ సిరాజ్ 6, హార్దిక్ పాండ్య 3, జస్ప్రీత్ బుమ్రా 1 వికెట్ పడగొట్టారు. అనంతరం ఈ టార్గెట్?ను భారత్ 6.1 ఓవర్లలోనే ఛేదించింది. ఆసియా కప్ ఇప్పటివరకు వన్డే, టీ20 ఫార్మాట్?లో జరిగింది. అయితే ఈ టోర్నీలో అత్యధిక సిక్స్?లు బాదిన రికార్డు టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. ఆసియా కప్‌లో రోహిత్ మొత్తం 37 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 40 సిక్స్?లు బాదాడు. అందులో వన్డేల్లో 28, టీ20 ఫార్మాట్?లో 12 సిక్స్?లు ఉన్నాయి. టోర్నీ హిస్టరీలో పరుగులు పరంగా భారీ విజయం సాధించింది కూడా టీమ్ఇండియానే. 2008 ఎడిషన్?లో హాంకాంగ్‌పై భారత్ 256 పరుగుల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీ చరిత్రలో ఇదే అతిపెద్ద విజయం. ఈ రికార్డు ఇప్పటికీ భారత్ పేరిటే ఉంది.

### టీమిండియా జెర్సీలపై 80% తగ్గింపు

టీమిండియా అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్. అడిడాస్ సంస్థ అధికారిక భారత క్రికెట్ జట్టు జెర్సీలపై భారీగా ధరలు తగ్గించింది. ఏకంగా 80% వరకు డిస్కౌంట్లు అందిస్తోంది. 2023 నుంచి భారత క్రికెట్ జట్టుకు కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్, ఇప్పటి వరకు అభిమానులకు జెర్సీలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయించింది. కానీ ఇప్పుడు చాలా తక్కువ ధరకే అధికారిక అడిడాస్ టీమ్ ఇండియా క్రికెట్ గేర్‌ను సొంతం చేసుకోవడానికి మంచి అవకాశం లభించింది.డిస్కౌంట్‌తో అమ్ముతున్న జెర్సీలపై డ్రీమ్?11 లోగో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో డ్రీమ్11 టీమ్ ఇండియాకు లీడ్ స్పాన్సర్‌గా ఉండేది. అయితే, భారతదేశంలో రియల్-మనీ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త చట్టాల వల్ల, బీసీసీఐతో దాని ఒప్పందం ముగిసింది. ఇప్పుడు బీసీసీఐ నేషనల్ టీమ్ లీడ్ స్పాన్సర్ హక్కుల కోసం కొత్తగా అప్లికేషన్లను స్వీకరిస్తోంది. దీంతో డ్రీమ్11 లోగో ఉన్న జెర్సీలను అడిడాస్ భారీ డిస్కౌంట్‌లతో అమ్ముతోంది.



# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!

## భారత్ ఏ జట్టుకు సారథిగా ఎంపిక

ఆసియా కప్ 2025 జట్టులో చోటు దక్కించుకోని టీమిండియా వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక బాధ్యతలు అప్పగించింది. భారత్ ఏ జట్టుకు శ్రేయస్ అయ్యర్‌ను సారథిగా ఎంపిక చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఐపీఎల్ 2024లో అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు. శుభ్‌మన్ గిల్ కోసం అతన్ని భారత జట్టులోకి తీసుకోలేదు. దాంతో సెలెక్టర్లపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. దాంతో తమ తప్పిదాన్ని సరిదిద్దుకునే క్రమంలోనే శ్రేయస్ అయ్యర్‌కు భారత్-ఏ జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించారనే వాదన వినిపిస్తోంది.అనధికారిక టెస్ట్‌లతో పాటు వన్డేలు ఆడేందుకు ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత పర్యటనకు రానుంది. లక్నోలోని ఏక్‌నా స్టేడియంలో రెండు అనాధికార టెస్ట్‌లతో పాటు కాన్పూర్‌లో మూడు అనధికారిక వన్డేల్లో ఇరు జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియా-ఏ జట్టుతో రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడే భారత్-ఏ జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది.ఈ జట్టు సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించింది. ధ్రువ్ జురెల్ అతనికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ రెండో అనధికారిక టెస్ట్ ఆడుతారని పేర్కొంది. లక్నో వేదికగా సెప్టెంబర్ 16 నుంచి ఈ అనధికారిక టెస్ట్‌లు ప్రారంభం కానున్నాయి. 16 నుంచి 19 మధ్య తొలి అనధికారిక టెస్ట్, సెప్టెంబర్ 23 నుంచి 26 మధ్య రెండో అనధికారిక టెస్ట్ జరగనుంది. ఆసియాకప్ 2025 జట్టులో చోటు దక్కని శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. దులీప్ ట్రోఫీలో 2025లో వెస్ట్ జోన్‌కు



ఆడుతున్న అయ్యర్.. తొలి ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 25 పరుగులే చేసి వెనుదిరిగాడు. రుతురాజ్ గైక్వాడ్(184) భారీ శతకంతో రాణించగా.. యశస్వి జైస్వాల్(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. వెస్ట్ జోన్‌కు సారథిగా వ్యవహరిస్తున్న శార్దూల్ ఠాకూర్(64) హాఫ్ సెంచరీతో రాణించాడు. జగదీశన్, రజత్ పటీదార్ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు.

# వరుసగా మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లిన అల్కరాస్

2025 యూఎస్ ఓపెన్‌లో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ పోరాటం ముగిసింది. తాజాగా జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్‌లో ప్రపంచ నంబర్ 2 కార్లోస్ అల్కరాస్‌ను ఢీ కొట్టిన జకోవిచ్ 6-4, 7-6 (4), 6-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో జకోవిచ్ యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాడు. అసాధారణ పోరాటంతో మ్యాచ్‌లో నెగ్గిన అల్కరాస్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్?కు ఇది వరుసగా మూడో గ్రాండ్ స్లామ్ ఫైనల్ కావడం విశేషం. ఈ సెమీస్‌లో 22 ఏళ్ల అల్కరాస్ పూర్తి ఆధిపత్యం సాధించాడు. తొలి సెట్‌లోనే జకోవిచ్‌ను 6- 4తేడాతో ఓడించి లీడ్?లోకి దూసుకెళ్లాడు. ఇక రెండో సెట్‌లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు సాగింది. ఈ సెట్?లో జకోవిచ్ బాగా పోరాడాడు. అల్కరాస్‌కు అంత ఈజీగా ఇవ్వలేదు. దీంతో గేమ్ టై బ్రేక్‌కు వెళ్లింది. అయినప్పటికీ పట్టు వదలని అల్కరాస్ ఈ సెట్‌నూ 7-6 (7/4) తో గెలుచుకున్నాడు. రెండో సెట్? హోరాహోరీగా సాగగా, మూడో సెట్ మాత్రం వన్‌సైడ్‌గా సాగిపోయింది. తొలి రెండు సెట్లలో ఉన్న అదే జోరును అల్కరాస్ కొనసాగించాడు. దీంతో ఆఖరి సెట్‌లో అతడికి జకోవిచ్ నుంచి ఎలాంటి పోటీ ఎదురుకాలేదు. ఈ సెట్‌ను అల్కరాజ్ 6-2 తేడాతో ఈజీగా గెలుచుకొని, ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. కాగా, అల్కరాస్ ఈ ఫైనల్‌లో స్థానం సాధించిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే ఫైనల్‌లో జనిక్ సినర్‌తో అల్కరాజ్ తలపడనున్నాడు. మరోవైపు, పురుషుల సింగిల్స్‌లో రెండో సెమీస్‌లో జనిక్ సినర్ (ఇటలీ)- ఫెలిక్స్ (కెనడా) పోటీపడ్డారు. ఈ మ్యాచ్?లో జనిక్ సినర్ అద్భుత విజయం నమోదు చేశాడు. అతడు ఫెలిక్స్‌పై 6-1, 3-6, 6-3, 6-4 తేడాతో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలి సెట్ నెగ్గిన సినర్, రెండో సెట్‌లో తడబడ్డాడు. ఈ రౌండ్‌లో ఫెలిక్స్ 3-6తో నెగ్గాడు. ఆ తర్వాత రెండు వరుస సెట్లలో సినర్ అధిక్యం ప్రదర్శించాడు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా రెచ్చిపోయాడు. ఫలితంగా చివరి రెండు సెట్లను 6-3, 6-4 తేడాతో గెలుచుకున్నాడు. దీంతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతడు అల్కరాస్?తో టైటిల్ పోరులో ఆడనున్నాడు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 07న జరగనుంది.కాగా, ఈ మ్యాచ్?కు ముందు జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. 38ఏళ్ల వయసులో



14వసారి యూఎస్ ఓపెన్ సెమీస్‌కు అర్హత సాధించాడు. ఈ క్రమంలో అత్యధికసార్లు ఈ ఘనత సాధించిన జిమ్మీ కానర్స్ (14) రికార్డును సమం చేశాడు. దీంతోపాటు ఒకే కేలండర్ ఇయర్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్స్ సెమీస్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ప్లేయర్‌గానూ జకోవిచ్ రికార్డు కొట్టాడు.

ఒకే కేలండర్ ఇయర్‌లో నాలుగు గ్రాండ్‌స్లామ్స్ సెమీస్ ఫైనల్స్?కు అర్హత సాధించడం జకోవిచ్?కు ఇది ఏడోసారి. అయితే ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయస్కుడు జకోవిచ్ కావడం విశేషం. ఈ ఘనత సాధించిన నాటికి జకోవిచ్ వయసు 38 ఏళ్ల 94 రోజులు.



# రాస్ టేలర్ సంచలన నిర్ణయం..

## రిటైర్‌మెంట్ వెనక్కి..

న్యూజిలాండ్ దిగ్గజ ఆటగాడు రాస్ టేలర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు 2021 డిసెంబర్ 30న వీడ్కోలు పలికిన టేలర్ తాజాగా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నాడు. అయితే.. ఈ సారి అతడు న్యూజిలాండ్ తరుపున ఆడడం లేదు. సయోవా అనే పసికూన జట్టు తరుపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా టేలర్ వెల్లడించాడు 'రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నాను. సయోటా జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ఎంతో గర్వపడుతున్నా. ఇదొక గొప్ప పునరాగమనంగా మారుతుందని ఆశిస్తున్నాను. నా వారసత్వం, సంస్కృతి తరుపున ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. జట్టుతో కలిసి నా అనుభవాలను పంచుకుంటా.' అని 41 ఏళ్ల టేలర్ శుక్రవారం తెలిపాడు. వెల్లింగ్‌టన్‌కు చెందిన రాస్ టేలర్ 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. కివీస్ తరుపున 112 టెస్టులు, 236 వన్డేలు, 102 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 44.7 సగటుతో 7683 పరుగులు చేశాడు. ఇందులో 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక వన్డేల్లో 47.5 సగటుతో 8607 పరుగులు చేశాడు. ఇందులో 21 శతకాలు, 51 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 26.1 సగటుతో 1909 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు అర్ధశతకాలు ఉన్నాయి. టేలర్ 2008 నుంచి 2014 వరకు ఐపీఎల్ ఆడాడు. 55 మ్యాచ్‌ల్లో 25.4 సగటుతో 1017 పరుగులు సాధించాడు. ఇందులో మూడు అర్ధశతకాలు ఉన్నాయి. రాస్ టేలర్ తల్లి సయోవా మూలాలు కలిగి ఉంది. ఆమె వారసత్వంతోనే టేలర్ కు సమోవా పాస్‌పోర్టు కూడా వచ్చింది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం అతడు మరో జట్టు తరుపున ఆడేందుకు నిరీక్షించాల్సిన మూడేళ్ల సమయం పూర్తైంది. 2026లో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీకి సయోవా అర్హత సాధించాలంటే క్వాలిఫయర్స్ టోర్నీ ఆడాల్సి ఉంటుంది. ఆసియా-పసిఫిక్ రీజియన్ తరుపున క్వాలిఫయర్‌లో సమోవా అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది.

# చరిత్ర సృష్టించిన అజిత్ చౌహన్

ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్) సీజన్ 12లో యూ ముంబా రైడర్ అజిత్ చౌహన్ చరిత్ర సృష్టించాడు. పీకేఎల్ 12 సీజన్‌లో ఇప్పటి వరకు ఒకే రైడ్‌లో 6 పాయింట్స్ సాధించిన తొలి ఆటగాడిగా అజిత్ చౌహన్ రికార్డుకెక్కాడు. శుక్రవారం వైజాగ్ వేదికగా బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అజిత్ చౌహన్ ఈ ఫీట్ సాధించాడు. 12 సీజన్ల పీకేఎల్ చరిత్రలో మాత్రం ఒకే రైడ్‌లో ప్రదీప్ నర్వాల్ 8 పాయింట్స్ సాధించాడు. పీకేఎల్ సీజన్ 5లో అతను హర్యానా స్టీలర్స్‌పై ఒకే రైడ్‌లో 8 పాయింట్స్ రాబట్టాడు. అజిత్ చౌహన్ సిక్స్ పాయింట్స్ రైడ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో అజిత్ చౌహన్ 13 రైడింగ్ పాయింట్స్‌తో బెంగళూరు బుల్స్ ఓటమిని శాసించాడు. దాంతో యు ముంబా 48-28 తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసింది. ఈ సీజన్‌లో యు ముంబాకు ఇది మూడో విజయం. అజిత్ చౌహన్‌కు తోడుగా సతీష్ కన్నన్(6), రింకూ(5) రాణించారు. బెంగళూరు బుల్స్‌లో ఆషిష్ మాలిక్(6), అలీ రేజా(6) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ మ్యాచ్‌ను బెంగళూరు 2-0తో ప్రారంభించినా.. యు ముంబా విజృంభించింది. వరుస పాయింట్స్‌తో దూసుకెళ్లింది. ఫస్టాఫ్ ముగిసే సమయానికి 13-5తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత బెంగళూరును ఆలౌట్ చేసిన యు ముంబా.. అదే



జోరును కొనసాగించి విజయాన్ని కైవసం చేసుకుంది. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 37-32 తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. నవీన్ కుమార్(6), రాహుల్(5), రాహుల్ అహ్రీ(6) హర్యానా విజయంలో కీలక పాత్ర పోషించారు. యూపీ యోధాస్‌లో గగన్ గౌడ(13) రాణించినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్ ఆరంభంలో దుమ్మురేపిన యూపీ యోధాస్ 17-12 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. కానీ సెకండాఫ్‌లో పుంజుకున్న హర్యానా.. రైడింగ్, ట్యాక్లింగ్‌లో సత్తా చాటి ప్రత్యర్థిని మట్టికరిపించింది.



సైమా అవార్డ్స్ 2025: హాట్ ఫోజులతో స్పెషల్ అట్రాక్షన్‌గా మీనాక్షి!





# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప-2, కల్కి౨౫౮) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు-డిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.



## కోట్లు సంపాదిస్తున్నా రష్మికాకి దొరకని సంతృప్తి!

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. జెట్ స్పీడ్ తో టాలీవుడ్..బాలీవుడ్ లో దూసుకుపోతుంది. అవకాశాలతో బిజీగా ఉంది. కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటుంది. మరో వైపు వాణిజ్య ప్రకటనలతోనూ బాగానే జుర్రుతోంది. ఇలా రెండు చేతులా సంపాదనే. నటిగా రష్మిక కూడా ఊహించని స్థానానికి చేరిపోయింది. ఇక బాలీవుడ్ లో స్టార్ లీగ్ లో చేరడమే ఆలస్యం. అందుకు ఎంతో దూరంలో కూడా లేదు. సరైన రెండు బ్లాక్ బస్టర్లు పడితే అక్కడికి చేరిపోతుంది. ప్రస్తుతం అమ్మడు ఆ పనిలోనే బిజీగా ఉంది. అందుకోసం ఎంతో కష్టపడుతుంది కూడా. ఆ కష్టం నుంచే ఇలా తెల్లవారు జామున లేచి ప్రయాణాలు చేయడం ఇబ్బందిగా ఉందంటోంది. ఉదయం 3:50 గంటలకు విమానంలో ప్రయాణి స్తోన్న సమయంలో విండో దగ్గర నుంచి తీసిన ఓ ఫోటోని షేర్ చేసింది. ఈ జర్నీ ఎంతో దారుణంగా ఉదంటూ చెప్పుకొచ్చింది. పగలో...రాత్రో కూడా అర్దం కాలేదంటూ అసహనంగా కనిపిం చింది. కానీ ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణం చేస్తుంది? అన్న వివరాలు మాత్రం రివీల్ చేయలేదు. కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయి రోజంతా పని చేయాలంటే కష్టంగా ఉందంది. అలా చేయడం చాలా నీరసంగానూ ఉందంటోంది. కంటికి సరైన నిద్రలేకపోతే అంతా నిరసమే అంటోంది. ప్రతీ రోజు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం అంటే కఠినంగా ఉ ంటుందని అభిప్రాయపడింది. ఇంతగా ఇబ్బంది పడి మరీ జర్నీలు చేస్తుంటే? కచ్చితంగా పనిలో భాగంగానేనని నెటి జనులు పోస్టులు పెడుతున్నారు. సినిమా షూటింగ్ లు ఉంటేనే యూనిట్ చెప్పిన టైమ్ కి స్పాట్ కి చేరుకోవాలి.

ఉదయమే షూటింగ్ అంటే ఆరు స్పాట్ ఓ ఉండాలి. ఉదయాన్ని షూటింగ్ కి హాజరవ్వాలంటే స్థానికంగా ఉంటే పర్వాలేదు. రీచ్ అవ్వడానికి గంట ముందు లేచినా సరిపోతుంది. కానీ దూరాబారం ప్రయాణాలు చేయాల్సి వస్తే మాత్రం ఇలాంటి ఇబ్బందులు తప్పవు. అందుకే చాలా మంది నటీమణులు కంటున్యూ షూటింగ్ ఉందంటే స్థానికంగానే నివాసం ఉంటారు. అలా లేని పక్షంలో ఇలాంటి అర్దరాత్రి...తెల్ల వారు జాము ప్రయాణాలు తప్పవు.

# హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్

### బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తి





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ -టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది -టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# దసరాకు విజయవాడ ఉత్సవ్

## సందడి చేయనున్న స్టార్ హీరోలు

ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు స్టార్ యాక్టర్లు థియేటర్లలో సందడి చేస్తుంటారు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు. దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలో వీరు కలవబ-ోతున్నారు.. చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు- పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు- ఇన్‌సైడ్ టాక్. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్‌పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం. అంతేకాదు కృష్ణా నది తీరాన ది మిస్ విజయవాడ బ్యూటీ- పీజియాంట్, మారథాన్ రేస్, బోటు- రేసు ఫెస్టివల్‌కే హైలెట్‌గా నిలువనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 జరిగే ఈ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కానుంది.











# మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు- సమాచారం.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# పుస్తకాలు విజ్ఞాన బాండాగారాలు..

- **జోగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా పుస్తక పఠనోత్సవం...**
- **పుస్తక ప్రదర్శన...**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించే విధంగా పఠనోత్సవం కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం రోజున జోగాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడు మేడికాల ఆంజయ్య ఆధ్వర్యంలో పుస్తక పఠనోత్సవం, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 600 పుస్తకాలను ప్రదర్శనకు ఉంచారు, విద్యార్థులు వివిధ రకాల పుస్తకాల యొక్క ఆవశ్యకతను తెలుసుకున్నారు, పలు పుస్తకాలను పఠనం చేశారు. నిర్వాహకులు అంజయ్య మాట్లాడుతూ పుస్తకాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రతి పుస్తకం మంచి మిత్రునితో సమానమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని , తద్వారా అపారమైన జ్ఞాన సముపార్జన జరుగుతుందని, భవిష్యత్ లో ఏ పోటీ పరీక్షలలోనైన విజయం సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని అన్నారు. ఒక సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కేవలం ఇరవై శాతం పుస్తకాలు మాత్రమే చదవబడుతున్నయని, ఎనబై శాతం పుస్తకాలు ఆల్మరాలకే పరిమితమవుతున్నాయన్నారు. పూర్తి స్థాయిలో విద్యార్థులు పుస్తకాలను చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు మహేశ్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# శోభాయాత్రను పరిశీలిస్తున్న పోలీసులు



- **సీసీ కెమెరాల ద్వారా వినాయక శోభాయాత్రను పరిశీలిస్తున్న కమాండ్ కంట్రోల్ పోలీసులు**

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 6 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గణేష్ శోభాయాత్రను ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పోలీసులు సీసీ కెమెరాల ద్వారా వినాయక నిమజ్జన శోభాయాత్రను మొత్తం నిశితంగా గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు అని, గణేష్ మార్గ లో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయిన, పోలీస్ బందోబస్తు అవసరం ఉన్న, ఎక్కడ అయినా గొడవలు జరిగిన వెంటనే సంబంధిత పోలీసులకు వైర్లెస్ సెట్ ద్వారా సమాచారం ఇస్తూ, తగిన చర్యలు తీసుకుంటూ, నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారు తెలిపారు. శోభయాత్రలో పాల్గొనే భక్తులు శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించూసుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు ప్రజలను కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు 8712670399 కి లేదా డయల్100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు తెలిపారు. సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్న మహిళా ఎస్సై శిరీష, రాములు, ఐటీ కోర్ శ్రీనివాసులు, తిలక్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

# మెడికల్ క్యాంపులు నిర్వహించండి

- **పాములపాడు మండలం లోని అన్నీ గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించండి**
- **మెడికల్ ఆఫీసర్ కు నివేదిక ఇస్తున్న సిపిఎం నాయకులు**



**నేటి సాక్షి :పాములపాడు సెప్టెంబర్ 06 :** పాములపాడు మండలంలోని ,ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మరియు వాతావరణనంలో కలిగే మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు పాములపాడు పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగలక్ష్మి కి నివేదికను అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి స్వామన్న నాయకులు టి వెంకటేశ్వరరావు మేకల రాజు మాట్లాడుతూ ఆగస్టు నెలలో కురిసిన భారీ తుపానుల వల్ల గాలిలో తేమశాతం ఎక్కువ ఉన్నందున సీజనల్ వ్యాధులు విష జ్వరాలు టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా డయేరియా లాంటి వ్యాధులు ప్రభలుతుండడంతో ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డాక్టర్లను ఏఎన్ఎం నర్సులను ఆశ వర్కర్లను నియమించి ఆయా వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ యాంటీబయోటిక్ లాంటి మందులను అందుబాటులో ఉంచాలని డయోరిడోరా సిట్రిజన్ బినా డ్రిల్ మందులు అందుబాటులో ఉంచాలన్నారు ముఖ్యంగా ఇస్కాల మిట్ట కందాల బాలికచర్ల గ్రామాలలో డయోరియా లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబులుతుంటాయని ఆ గ్రామాలలో చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలకు అండగా వైఎస్ఆర్సిపి



- **రైతుల ఎదుర్కొంటున్న యూరియా సమస్యను వెంటనే పరిష్కరించాలి**
- **మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మణి**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సెప్టెంబర్ 9 నా రైతులు ఎదురుకుంటున్న యూరియా సమస్యపై తలపెట్టిన పోరాటాన్ని ప్రతి ఒక్క రైతు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి. శ్రీరంగరాజపురం : కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి రైతులు పై వివక్ష చూపిస్తా ఉంది. నాడు నుంచి నేడు వరకు అడుగడుగునా అన్నదాతలు అనేక సమస్యలతో సతమతమవుతున్న ఈ కూటమి ప్రభుత్వం ఇంత వరకు రైతుల సమస్యలను పరిష్కరించలేదు. రబీ సీజన్ ప్రారంభమైన రైతులకు ఇంతవరకు యూరియాను అందించని ఈ కూటమి ప్రభుత్వం.. పై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకి నాణ్యమైన యూరియా, విత్తనం, రసాయన మందులను అతి తక్కువ ధరలకే అందించేవారు కానీ నేడు... అడుగడుగునా రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో ఈ కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరను ఫ్యాక్టరీ యాజమాన్యం ఎందుకు మామిడి రైతులకు చెల్లించలేదు అని ఆరోపించారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

**రాజమూరి శ్రీనివాస్**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6 :** టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భాన టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ వైస్ చైర్మన్ టీసి శ్రీనివాస్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిసి కులగణనలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు చేయూత అందిస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు యావత్ రాష్ట్ర ప్రజల తరఫున రాజమూరి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి తీసుకున్న జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతగా, పేద ప్రజలకు, రైతులకు మేలు చేసేవిధంగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసున్నందుకు మోదీ చిత్రపటానికి పాలాభిషేకం గన్నేరువరం మైలారం గ్రామం లో భారతీయ జనతాపార్టీ విలాసాగరం రాయమల్లుబీ బూత్ కొంకటి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు రైతులు పాల్గొని వారి ఆనందాన్ని వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమం లో నగునూరి శంకర్ మరియు సీనియర్ నాయకులు విరగోని వెంకటేష్బీ బుర్ర శ్రీను,బొమ్మ మహేష్,రంగనవేణి కుమార్,గువ్వ ఆంజనేయులు,బుర్ర చంద్రశేఖర్,దొగ్గల జగన్, జక్కనపెల్లి రాజ్ కుమార్,పేరం పర్శరాం,పసుల అనిల్బీబల్లా సుమన్,శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్ మరియు వివిధ గ్రామాల బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు


## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 6 :** పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి గారి నివాసంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌ"శ్రీ డా" వాకిటి శ్రీహరి గారి సతీమణి శ్రీమతి వాకిటి లలిత గారు. లబ్ధిదారుల వివరాలు కర్నె గ్రామానికి చెందిన పి. సురేష్ (55,000), దాసర్ దొడ్డి గ్రామానికి చెందిన తమ్మపోల్ల గోపాల్ (38,000) కర్నె గ్రామానికి చెందిన పీ సురేష్ (24000) ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ గుప్తా ,శ్రీనివాసులు ,పూజా శివ హేమ సుందర్, ఓబ్లేష్ ,కల్లూరి గోవర్ధన్ గుంతలి రవి కురుమన్న తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మన్యం కొండ దేవస్థానంలో భక్తుల దర్శనాలను నిలిపివేత

**8న 9 గంటలకు మళ్ళీ దర్శనాలకు అనుమతి**



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6:** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 7న భక్తుల దర్శనాలను నిలిపివేయనున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయంలో దర్శనాలను నిలిపివేస్తున్నారు. ఆరోజు మధ్యాహ్నం 1గంట నుండి ఆలయ ద్వారబంధనం చేయనున్నారు. తిరిగి ఈనెల 8న దేవస్థానంలో ఉదయం 9 గంటలకు సంప్రోక్షణం, అభిషేకం, అలంకారం, బాల భోగం అనంతరం భక్తుల దర్శనాలను యధావిధిగా అనుమతించనున్నారు. కావున ఈ విషయంలో భక్తులు దేవాలయానికి సహకరించాలని దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వైద్యం, విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- పేద విద్యార్థులకు వైద్యం, విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద విద్యార్థులకు వైద్యం విద్యను దూరం చేస్తుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి కృపా లక్ష్మీ మండిపడ్డారు అదేవిధంగా 1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు 11 . దానితోపాటు పద్మావతి అటామస్ కాలేజీ కలుపుకుంటే మొత్తం 12 కళాశాలలు. 2019 ముందు మూడు దాపాలుగా సీఎం గా ఉన్ చంద్రబాబునాయుడు ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయిన పెట్టారా....? మా జగనన్న ప్రభుత్వంలో కొద్దికాలంలోనే 17 మెడికల్ కళాశాలను తీసుకురావడం జరిగింది. అందులో ఐదు కళాశాలలో పూర్తయి తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. మిగిలిన కళాశాలలను పూర్తి చేయవలసిన బాధ్యత ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుపై ఉంది. ముఖ్యమంత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం దారుణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3 దాపాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న కనీసం ఒక్క మెడికల్ కళాశాలను ఎందుకు తీసుకురాలేకపోయారు. అటు ప్రజారోగ్యం... ఇటు వైద్య కళాశాలలు.. ఇక ప్రైవేట్ చేతుల్లోకి దేశ చరిత్రలో తొలిసారిగా ఏకంగా 17 కొత్త మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు మాత్రమే. కొత్త కళాశాల మంజూరు కోసం కేంద్రంపై అనేక రాష్ట్రాలు ఒత్తిడి చేస్తున్న.. ఆంధ్రప్రదేశ్లో మాత్రం ఉన్న కళాశాలలో ప్రైవేట్ పరం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి చెందుతుంది. కళాశాలను ప్రైవేటు పరం చేయడంతో మెడికల్ సీట్లు పోవడంతోపాటు నాణ్యమైన వైద్యం నాణ్యమైన విద్య పేదల విద్యార్థులకు దూరం చేస్తున్నటువంటి చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది. సంపద సృష్టి అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయడమేనా...? అపర సంజీవని ఆరోగ్యశ్రీ బీమా పద్ధతిలో అమలు . దేశంలోని అత్యుత్తమంగా విధానానికి బాబు సర్కార్ ముగింపు పలకడం దారుణం. వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంకు రాగానే మీరు తీసుకువచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేస్తాం. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందిస్తాం.

# లడ్డు కైవసం చేసుకున్న ముస్లీం యువకుడు

- జీళ్ళచెరువులో వినాయక లడ్డు కైవసం చేసుకున్న ముస్లీం యువకుడు



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 6 :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో మతసామరస్యానికి అద్దం పట్టింది. గ్రామంలోని బొడ్రాయి బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం లడ్డు వేలం పాటను నిర్వహించగా ముస్లీం మతానికి చెందిన షేక్ నాగుల్ మీరా రూ. 20వేలకు పాటను కైవసం చేసుకున్నాడు. దీంతో గ్రామస్థులు నాగుల్ మీరా సాహెబ్ కు అభినందనలు తెలిపారు. మతసామరస్యానికి అద్దం పట్టే విధంగా జీళ్ళచెరువు గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరం కలిసి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల వెంకన్న, పెండ్ర అంజయ్య, షేక్ సైదులు, బెజవాడ శ్రీకాంత్, ముద్రబోయిన వెంకటనారయణ, పంజాల రాజేష్, ఐతగాని రంగయ్య, ముద్రబోయిన వీరబాబు, ఐతగాని వీరభద్రం, కొండం వెంకన్న, కొండం యాదగిరి, యశ్వీత, మౌనిక, సాయి ప్రియా, వినిత,సాయిశ్రీ, ఉషా, అశ్వీత్, శీరిషా, హర్షిణి, లక్ష్మి రాంచరణ్, రేష్మ, హర్షిత, రోహిణి, కావ్య, చరణ్య, రేహానా, రష్మిక, నవనీత్ తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం




- దేవరకద్ర మండల స్థాయి ఉత్తమ ఉ పాధ్యాయులుగా 18 మంది ఎంపిక

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో శనివారం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల విద్యాధికారి బలరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మండల ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దేవేంద్రమ్మ, జడ్.పి.హెచ్.ఎస్ కోయిల్ సాగర్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్ లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మందికి అవార్డులను అందజేశారు. ఈ అవార్డులను అన్నపూర్ణ ఎస్ ఏ హిందీ జడ్పిహెచ్ఎస్ (గర్ల్స్) దేవరకద్ర, బద్రియ ఎస్ ఏ ఇంగ్లీష్ జడ్.పి.హెచ్.ఎస్ బస్వాయిపల్లి, మహమ్మదీ బేగం ఎస్ జి టి ఉర్దూ మీడియం దేవరకద్ర, జయమ్మ ఎస్జిటి ఎంపీపీ ఎస్ దేవరకద్ర (ఎం ఆర్ సి), సి.జే. స్నేహలత ఎస్జిటి యుపిఎస్ గద్దె గూడెం, కురుమూర్తి ఎస్జిటి యుపిఎస్ వెంకటాయపల్లి, మురళీధర్ ఎస్ఏ మాథ్స్ జడ్పిహెచ్ఎస్ లక్ష్మీపల్లి, జె సురేష్ కుమార్, ఎస్ జి టి యుపిఎస్ గుడిబండ, శ్రీ వరలక్ష్మి ఎస్ఏ ఫిజికల్ సైన్స్ జెడ్ పి హెచ్ ఎస్( గర్ల్స్) దేవరకద్ర, టి రాఘవేంద్ర స్వామి SA తెలుగు జెడ్ పి హెచ్ ఎస్ కోయ-ల్ సాగర్, జి హరీష్ కుమార్ రెడ్డి ఎస్ఏ ఫిజికల్ సైన్స్ యుపిఎస్ అడవి అజిలాపూర్, జయకుమార్,ఎస్ ఏ హిందీ , జడ్పిహెచ్ఎస్ డోకుర్, సత్యనారాయణ ఎస్ ఏ మాథ్స్ జెడ్పిహెచ్ఎస్ గోపన్ పల్లి,మాలతి ఎస్జిటి పిఎస్ కోయిల్ సాగర్, నాగరాజు ఎస్ జి టి యుపిఎస్ జీనుగురాల, హెచ్ఎం లలిత ఎస్ జి టిపిఎస్ (బిసి) గోపన్ పల్లి), కృష్ణయ్య ఎస్జీటీ పీఎస్ డోకుర్, భీమ్ సేన్ , ఎస్జిటి యుపిఎస్ అడవి అజిలాపూర్ లకు ఈ అవార్డులో అందజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుచ్చిరెడ్డి, వేణుగోపాల్, అజయ్, కృష్ణ,కే. శంకర్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గోపి శంకర్, గౌరీ శంకర్, సృజన లతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీ పీసీ సీ అధ్యక్షుడి మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు

- టీ పీసీ సీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవి కుమార్



**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 6 :** పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్, పీసీసీ జనరల్ సెక్రెటరీ కొమురయ్య, సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నాటి నుంచి నేటి వరకు పార్టీలోని అన్ని వర్గాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో ముందుంటూ అందరికీ సానుకూలంగా వ్యవహరిస్తున్న మహేష్ గౌడ్ అధిష్టాన వర్గం మన్ననలు అభినందనీయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఎనలేని కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు బీసీ వర్గాలు అండగా ఉంటాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మహేష్ గౌడ్ చేస్తున్న కృషి ఎనలేని అన్నారు.

# పేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 6 :** నారాయణపేట పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ వాటర్ సెక్షన్ లో ఔట్సోర్సెస్ బురుడువాడి నివాసి శేఖర్(45) ఏరియా ఆసుపత్రి ముందు గణేష్ డీజే ముందు డాన్స్ ఆడుతూ కిందపడి అపస్మారక స్థితి లో పడడంతో హుటాహుటిన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ సహాయంతో ఆటోలో వేసుకొని పాత బస్టాండ్ దగ్గర ఉన్న శివన్న సైన్యం సహకారంతో యశోద హాస్పిటల్ ముందు హుటాహుటిన డాక్టర్ తో చికిత్స చేసిన లాభం లేకుండా అప్పటికే వ్యక్తి మృతి చెందాడు ఈ సంఘటన పేట జిల్లా కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది.

# ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న..సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి . సెప్టెంబర్ 06 :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర పరిధిలోని మహేశ్వరం, సిరిగిరిపురం, కల్వకోల్, గ్రామాలలో వినాయక నిమర్జన కార్యక్రమాలతో పాటు మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాలూలో ఏర్పాటుచేసిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి వినాయక మండపాల అధ్యక్షులు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు శాలువాలు వె-ఎమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు దళితులు తదితరులు పాల్గొన్నారు

# రామరథానికి ఘన స్వాగతం

**మహిళల ప్రత్యేక పూజలు**



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి శనివారం చేరుకున్న రామరథానికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రామాలయానికి చేరిన అయోధ్య నుండి వచ్చిన రామరథానికి మహిళలు మంగళాహారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో రామరథాన్ని పుర వీధులగుండా తీసుకెళ్లగా గ్రామస్తులు పూజలు జరిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్దరాజమూరు ఎంపీ యుపిఎస్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉ పాధ్యాయుడు కే. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శంకర్ మాట్లాడుతూ మనకు మొదటి గురువు తల్లిదండ్రులని, ఆ తర్వాత ఉపాధ్యాయుని అని అన్నారు. అందుకే మాతృదేవోభవ ,పితృదేవోభవ ,ఆచార్యదేవోభవ అని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య, సూర్యుడు లేనిది వెలుగు లేదు, ఔషధం సేవించకుండా రోగం నయం కాదని గురువు లేకుండా జ్ఞానము లభించదన్నారు. అదే విధంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్ర ,వారు చేసిన సేవలు ,ఎదిగిన విధానం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. శంకర్, కే వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

## రూ.15కోట్ల నిధుల వినియోగంపై చర్చ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణ అభివృద్ధి పనుల వ్యవహారంలో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ తన నివాసంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకు రూ.15 కోట్ల నిధులను మంజూరు చేయగా ఇట్టి నిధుల వినియోగంపై అధికారులతో చర్చించారు. రాయికల్ పట్టణంలో ప్రాధాన్యత ప్రకారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరదల సమయంలో ఇబ్బందులు ఎదురైయ్యే వార్డుల్లో మురికికాల్వల నిర్మాణ పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చౌరస్తాలలో సుందరీకరణ పనులు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర పనుల విషయంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. ఈ సమీక్షలో కమిషనర్ మనోహర్గౌడ్, ఎఇ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన ఏఓ రామడుగు వాణి



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 6:** కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామంలో శనివారం వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ,ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ, ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుల శ్రీను, దాసరి గోపి రైతులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛే జర్నలిస్టుల ఆయుధం

- ‘కోరుట్ల-ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్’ ఆధ్వర్యంలో ‘జర్నలిస్టు-డే’ వేడుకలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ‘జర్నలిస్టు-డే’ సందర్భంగా ‘కోరుట్ల ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్’ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో జర్నలిస్టులు కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం ఉత్సాహంగా మారింది.

### పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యం

జర్నలిస్టులే ప్రజాస్వామ్యానికి పునాది స్తంభాలని అధ్యక్షులు లక్ష్మీరాజం అన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం జర్నలిస్టుల అత్యంత ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, వారి వాస్తవ పరిస్థితులు అక్షరాల రూపంలో బయటపడితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని గుర్తు చేశారు.

### సామాజిక బాధ్యత మరవొద్దు

జర్నలిస్టులు కేవలం వార్తలు రాసేవాళ్లు మాత్రమే కాదని, సమాజానికి అద్దం పట్టేవాళ్లు అని లక్ష్మీరాజం వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన నిలబడి, వారి కష్టాలు, బాధలు, ఆశలు ప్రతిబింబించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నిజాయితీతో కలం నడిపితేనే జర్నలిస్టు వృత్తి విలువ పెరుగుతుందని సూచించారు.

### ఐక్యతతో ముందుకు

ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టులు ఒకే తాటిపై నడవాలని ఆయన హితవు పలికారు. ఏవైనా ఒత్తిళ్లు ఎదురైనా కలిసికట్టుగా ఉంటేనే పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల ఐక్యతే వారికి బలమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య,ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్,ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, జమిల్,రఫీ,భార్గవ్, రాధాకృష్ణ, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



## భాస్కర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** టీవీ5 & సిటీ కేబుల్ రిపోర్టర్ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటు తో మరణించారు. శనివారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని ఈదులగూడలో వారి స్వగృహంలో భాస్కర్ పార్థివదేహానికి పూల మాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, తక్షణ సహాయంగా రూ.50 వేలు అందించి, ఇది సహాయం కాదు భాస్కర్ మీడియా ద్వారా అందించిన వారి సేవలకు వారికి మా బాధ్యతగా అందిస్తున్న గౌరవం అని అన్నారు. అనంతరం మీడియా మిత్రులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి పిల్లలకు తండ్రి లేని లోటు లేకుండా వారికి అండగా ఉంటామని, వారికి ధైర్యం చెప్పారు. ఘనంగా అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం నుండి బయలుదేరి సాగర్ రోడ్ రాఘవ థియేటర్ వరకు మీడియా మిత్రులు బైక్ ర్యాలీ నిర్వహించారు. టివి5 రిపోర్టర్ దండ భాస్కర్ అంతిమయాత్రలో పలువురు రాజకీయ నాయకులు, రిపోర్టర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొని వారి ఫోటోకు పాలాభిషేకం చేసి, ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు & ఈదులగూడెం తాజా మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, మరియు జర్నలిస్ట్ లు, అభిమానులు బిఎల్ఆర్ బ్రదర్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

## నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు :



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 6:** ఆర్థిక సమస్యలతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నూకల మల్లయ్య కుమారుడు నూకల సాయికుమార్ (23) డిగ్రీ వరకు చదివి తండ్రితో కలిసి సొంత కిరణం షాపు నడుపుతున్నాడు.. ఇటీవల ఆర్థిక సమస్యలు తలెత్తడంతో మనస్తాపం చెంది శుక్రవారం ఉదయం ఊరు చివరన కాలువ వద్ద పురుగుల మందు తాగాడు..విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం వెంటనే ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.. ఎంతో భవిష్యత్తు ఉన్న సాయికుమార్ అర్థంతరంగా తనువు చాలించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు బీఆర్ఎస్ నాయకుడు నూకల మల్లయ్య కుమారుడు సాయి కుమార్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న కూసుమంచి మండల బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్ పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి అసిఫ్ పాషా,జిల్లా నాయకులు మల్లిడి వె%శీ%కన్న , మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ, దాసరి వెంకన్న, ఎస్.కె అల్లి, మంద ప్రసాద్, మక్కాపల్లి రామకృష్ణ, భారీ రమేష్, కట్ల నాగేశ్వరావు, నలగాటి నాగయ్య, ఆడెపు సతీష్,బుర్ర శీను,దామళ్ళ కోటి ఉన్నారు.

# బై బై గణేశా.. మళ్లీ రా గణేష



**నేటి సాక్షి, నేను నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 06:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గణపతి బొప్పా మోరియా, బై బై గణేష మళ్లీ రా గణేశా అంటూ నినాదాలు మిన్నంటగా మండలంలో వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. 9 రోజుల పాటు పూజలందుకున్న ఏకదంతుడికి మండలంలోని ప్రముఖులు పూజలు చేసిన అనంతరం భారీ బందోబస్తు నడుమ శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ఊరు చివర ఉన్న పెద్ద చెరువులో మండల అధికారుల సమక్షంలో బందోబస్తుతో బై బై గణేష మళ్లీ రా గణేశా అంటూ చిన్న, పెద్ద అందరు కలిసి కేరింతలతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ఎస్సై గోవర్ధన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, గ్రామ సిబ్బందితోపాటు, సురేందర్, భరత్, నరేష్, సందీప్, సందీప్, లోకేష్, సమ్మయ్య, నాగరాజు, మనీష్,మహేష్, రాజేష్, శ్రీకాంత్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రికి కృతజ్ఞతలు

## తెలియజేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న తిరుపతి శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కారించడానికి క్యాబినెట్ సమావేశం అజెండాలో ప్రవేశపెట్టి సమస్యను పరిష్కరించడానికి విశేషంగా కృషి చేసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ కి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో చేసిన అభివృద్ధి పనులను మంత్రికి తుడా చైర్మన్ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ను మంత్రి లోకేష్ అభినందించారు. త్వరలో శెట్టిపల్లి లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసి లేఅవుట్ అభివృద్ధి చేసి వారికి అందజేయాలని మంత్రి సూచించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై నిర్లక్ష్యం ఎందుకు..?

- జగనన్న ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు వచ్చాయి
- విద్యార్థులకు ఆ కాలేజీలను అందుబాటులోకి ఎందుకు తేలేదు ?
- ప్రయివేటు మెడికల్ కాలేజీలకు కాసులు కురిపించేందుకేనా..?
- మెడికల్ సీట్లు కోల్పోయిన విద్యార్థులకు ఏమని సమాధానం చెబుతారు ?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి రూరల్ :** 'బాబుగారు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ఎందుకు అంత నిర్లక్ష్యం చూపుతున్నారు.. మీరు అత్యధిక కాలం ముఖ్య మంత్రిగా పనిచేశానని గొప్పలు చెప్పు కోవడం తప్ప.. మీ హయాంలో ఇప్పటి వరకు మొత్తం 12 మెడికల్ కాలేజీలు తెస్తే ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కట్టించారు. కనీసం ఆ కాలేజీలను సక్రమంగా ప్రారంభించడం కూడా మీ కూటమి ప్రభుత్వంకు చేత కాలేదు.. మీ నిర్లక్ష్యం వల్ల మెడికల్ సీట్లు కోల్పోయిన విద్యార్థులకు ఏమని సమాధానం చెబుతారు..'' అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రశ్నించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంటలోని పార్టీ కార్యాలయంలో శనివారం మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంపై పోరాడేందుకు శనివారం విద్యార్థి సంఘం నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మొత్తం 17 మెడికల్ కాలేజీల్లో 5 కాలేజీలు ప్రారంభం కాగా మరో 7 కాలేజీలు ఎన్నికలు జరిగే సమయానికి అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా వున్నాయన్నారు. ఆ తరువాత మరో 5 కాలేజీలను ప్రారంభించాల్సిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా దృష్టి పెట్టక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మొత్తం 12 మెడికల్ కాలేజీల్లో విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చిందని ఆరోపించారు. నిరు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వంకు మాత్రమే దక్కుతుందని విమర్శించారు. జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని బయటకు కనబడకుండా చేయడానికి పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు రాకుండా చేశారని, ప్రయివేటు మెడికల్ కాలేజీలకు కాసులు కురిపించేందుకు అలా చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 2360 ఎంబీబీఎస్ సీట్లు వుండగా గత ప్రభుత్వంలో తెచ్చిన 12 కొత్త మెడికల్ కాలేజీల ద్వారా 2550 సీట్లు పెరిగేవని వివరించారు. వైద్య విద్యలో ప్రభుత్వం చేసిన మోసాన్ని బయటపెట్టడానికి త్వరలో ఉద్యమం చేయనున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి చంద్రగిరి నియోజకవరం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి మండల అధ్యక్షులు గూడూరు రఫీ,యశ్వంత్ రెడ్డి,వినోద్ కుమార్,నక్క హరినాథ్ ,హరీష్,ఉమ్మడి చిత్తూర్ జిల్లా కరియవర్గ సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ,నరేశ్ ,వెంకట్రమణ నాయక్ విద్యార్థి నాయకులు శేష రెడ్డి ,రెడ్డి నాయక్ ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ యూత్ గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన సబితా



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 06 :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 35వ డివిజన్ బాలాపూర్ చౌరస్తా ప్రశాంతినగర్ శ్రీ హనుమాన్ యూత్ గణనాధుని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సబితఇంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు వర్షాలు వచ్చినా ప్రశాంతి నగర్ అంతా వరదనీటిలో మునిగి ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారని ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకుండా సమస్యను పరిష్కరించామని ప్రజలందరూ కూడా చాలా ప్రశాంతంగా ఉన్నారని గుర్తు చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మాజీ ఎంపీటీసీ జటావత్ శీను నాయక్ బిఆర్ఎస్ పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి జిల్లాలగూడ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ మాదారి రమేష్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరు రెడ్డి స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ హనుమాన్ యూత్ కుటుంబ సభ్యులు రాకేష్ గౌడ్. కర్ణాకర్ .నవీన్. కిషన్ చారి .శివ .దీపక్ సాయి. నాని. లక్ష్మణ్. రాము. ప్రదీప్. అనిల్. శ్రీకాంత్ .నరేష్. కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# గణనాధుని లడ్డు వేలం

**యువ శక్తి సేవా సమితి - బంగారు తల్లి కాలనీ**




**నేటి సాక్షి రాజేంద్రనగర్ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గత 10 రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడి శనివారం శివరాంపల్లి గ్రామంలో లడ్డు వేలం నిర్వహించారు. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన కుక్కల శ్రీనివాస్, కౌశిక్ వర్ధన్, రవికుమార్, శ్రీ కంట, త్రివేంధర్ రెడ్డి, వేలంపాటలో లడ్డును రూ,40,000 త్రివేంధర్ రెడ్డి, రూ 27,500, కుక్కల శ్రీనివాస్, రూ 15,000, కౌశిక్ వర్ధన్, రవికుమార్, రూ 6,000 శ్రీ కంట, వేలంపాట సభ్యులు పాల్గొని దక్కించుకున్నారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్నేశ్వరుని లడ్డు కైవసం చేసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు గణనాథుడు సర్వ విఘ్నానలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.లడ్డు కైవసం చేసుకున్న వారందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి సేవా సమితి, చంద్రశేఖర్, సతీష్, కుక్కల మధుసూదన్, కుక్కల శీను, దేవేందర్,రమేష్,శేఖర్, రాజేష్, చిన్నారెడ్డి, మనీష్, త్రివేంధర్ రెడ్డి, సురేష్ , ప్రశాంత్,శుభం, చందు, బంగారు తల్లి కాలనీ కమిటీ సభ్యులు గాజుల విజయ్ కుమార్, యాదయ్య, నరసింహ, సాగర్ సత్యం, యువశక్తి సేవా సమితి, బంగారు తల్లి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 6:** తన ప్రేమను యువతి నిరాకరించిందని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు.. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన తుపాకుల సిద్దు (25) ఒక అమ్మాయి తన ప్రేమను నిరాకరించిందని మద్యానికి బానిసయ్యాడు.. దీంతో మనస్తాపానికి గురైన సిద్దు శనివారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. మృతుని తండ్రి హుస్సేన్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# చింత కుంట చెరువు లో గణేష్ నిమజ్జనాలు




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ల బాపు )జగిత్యాల :** పట్టణంలో చింత కుంట చెరువు లో జరుగుతున్న గణేష్ నిమజ్జనాలు.వీధుల్లో ఇంకా మండపాల్లోనే ఉన్న గణనాధులు. ఎప్పటిలాగే రేపు ఉదయం వరకు జరగనున్న గణేష్ నిమజ్జనం

# కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు




- మహిళా లోకం పెద్ద ఎత్తున తరలిరావాలి
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశ్యం చేసిన నేతలు
- దుర్మార్గపు పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం
- ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి
- పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ సత్తా ఏంటో చూపిద్దామని రాప్తాడు కోఆర్డినేటర్,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. శనివారం రాప్తాడు లోని పరిటాల రవీంద్ర భవన్ లో ఈనెల 10న విజయోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరోవైపు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ఇక్కడి ప్రజలు పరిటాల కుటుంబాన్ని, టీడీపీని ఎంతగా ఆదరిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడు మనకు అత్యంత సమీపంలోనే రాష్ట్ర స్థాయిలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ జరిగినా రాప్తాడు నుంచి భారీ కార్యకర్తలు తరలివస్తారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో భారీగా జనం వచ్చేలా చూడాలన్నారు. గత వైసిపి దుర్మార్గ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఇచ్చిన మాట తప్పలేదని,ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందని.. మరీ ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వ పని తీరుపై సంతోషంగా ఉన్నారన్నారు. స్వచ్ఛందంగానే ఈ కార్యక్రమాన్ని తరలివచ్చే అవకాశం ఉందని.. ఇలాంటి సమయంలో నాయకులు చొరవ తీసుకుంటే ఈ సభను విజయవంతం చేయవచ్చున్నారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సునీతమ్మ మంత్రిగా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధినాయకుడు ప్రణాళిక అబద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జిల్లాలో ఏవీ జరగలేదని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వార్డుల దగ్గర నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభను విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని.. ఇందులో సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోపే అమలు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15వేల రూపాయల సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మహిళలు ఎక్కువగా ప్రభుత్వ పథకాలపై సంతోషంగా ఉన్నారన్నారు. ఎక్కడ ఏ మహిళను పలుకరించినా.. ఈ పథకాల గురించి మాట్లాడుతున్నారన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇందులో సగం మందికి పైగా మహిళలే ఉంటారన్నారు. సభకు ఎంత మంది వస్తారు.. వారి వాహనాలు, భోజన సౌకర్యాలు ఎలా చేయాలన్న అంశం గురించి నాయకులు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించి నాయకులు దిశానిర్దేశ్యం చేశారు.ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, రాప్తాడు అబ్జర్వర్ ఆదోని కృష్ణమ్మ ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముట్టడి. విజయవంతం.. ఎం- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు.



**నేటి సాక్షి:జూపాడుబంగ్లా సెప్టెంబర్ 06 :** జూపాడు బంగ్లా మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, రాజకీయాలకు కతీతంగా అభివృద్ధి చేయాల్సిన ప్రజాప్రతినిధులే పనులకు అడ్డంకిగా మారారని ఆటంకంగా మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నిరాహార దీక్షకు దిగుతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ జూపాడు బంగ్లా సర్వసభ్య సమావేశం జరుగుతున్న ఎంపీడీవో కార్యాలయం దగ్గర సీపీఐ ఆందోళనకు దిగింది.. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి శ్రీను అధ్యక్షత వహించారు. అధికారులు హామీ. జుపాడు బంగ్లా మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, తక్షణమే సిసి రోడ్లు కి గ్రామ తీర్మాణాలు అమలుకు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, స్మశానం ఇళ్ల స్థలాల కల్పనకు, త్వరితగతిన కృషి చేస్తామని సిపిఐ నాయకులకు ఎంపీడీవో గోపి కృష్ణ తహసిల్దార్ చంద్ర శేఖర్ నాయక్ ఎంపీపీ సువర్ణమ్మ,ఎస్ ఐ మల్లికార్జున లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మక్బూల్ బాషా, మండల నాయకులు పుల్లన్న, నాగన్న,మనోహర్, రమణ, రాజు,అంజి,బాలమాసి,రాజు పోలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
7 సెప్టెంబర్2025


# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగారావు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** జిల్లాలో రహదారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (%వీఎ×%) రంగారావు హెచ్చరించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు మాట్లాడుతూ, వాహనదారులు తమ వెంట తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్, మరియు ఇన్సూరెన్స్ వంటి ముఖ్యమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే జరిమానా విధించబ డుతుందని స్పష్టం చేశారు. అలాగే, పరిమితికి మించి లోడ్ వేయడం, అతి వేగంతో వాహనం నడపడం వంటివి ప్రమాదాలకు కారణమవుతున్నాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనం నడిపే సమయంలో అలసటగా లేదా నిద్ర వస్తున్నట్లు అనిపిస్తే, వాహనాన్ని సురక్షితమైన ప్రదేశంలో ఆపి, చల్లని నీళ్ళతో ముఖం కడుక్కోవాలని ఆయన సూచించారు. ఇది రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. రహదారి భద్రత విషయంలో ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాలాపూర్ లడ్డు వేలంపాట, శోభ యాత్రలో సబితా



- బాలాపూర్ లడ్డు వేలంపాట, శోభ యాత్రలో సబితా ఇంద్రారెడ్డి...
- సాగర తీరానికి బయలుదేరిన బాలాపూర్ గణేష్ ..
- 35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డు

**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.. 06 :** మహేశ్వరం నియోజకవర్గము పరిధి లో ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డు వేలం కార్యక్రమానికి నిమజ్జన శోభాయాత్ర మహోత్సవములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ గ్రామంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరు కుంటున్న తరుణంలో భక్తులు కరతాళ ధ్వనులతో మధ్య జై జై గణేశా బై బై గణేశా అనే నినాదంతో బాలాపూర్ మారుమోగిపోయింది. బాలాపూర్ గణేష్ శోభాయాత్ర సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బాలాపూర్ ఉత్సవ కమిటీ వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసి తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలును వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ అనిత రెడ్డి హరినాథ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# "మళ్ళీ తిరిగిరా నేస్తమా"

## ఘనంగా జర్నలిస్ట్ భాస్కర్ అంతిమయాత్ర






- ఈదులగూడ నుండి అమరవీరుల స్థూపం వరకు జర్నలిస్టుల ర్యాలీ
- జోహార్లు భాస్కర్ అన్న నినాదాలతో...అంతిమయాత్ర
- పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** స్నేహశీలి, అందరిబంధువు, సిటికేబుల్ న్యూస్ రీడర్, టీవీ5 జర్నలిస్ట్ దండ భాస్కర్ శుక్రవారం రాత్రి సిటీ కేబుల్ కార్యాలయంలో విధుల్లో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. శనివారం పట్టణంలోని విలేకరులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విలేఖరులందరు భాస్కర్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఈదులుగూడ నుండి అమరవీర స్తూపం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లు, కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్



- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శాస్త్రి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (బాపట్ల టౌన్) :** ఆంధ్రప్రదేశ్ నూతనంగా విడుదల చేసిన రాష్ట్ర బాపట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పురోహితులు చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి కి రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఆయన శనివారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ని మర్యాద పూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ శాస్త్రి మాట్లా డుతూ నాకు కేటాయించిన రాష్ట్ర పదవికి న్యాయం చేస్తానని అన్నారు. అదేవిధంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాస్కర్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన భాస్కర్ రావు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడకు చెందిన ప్రముఖ టివి5 రిపోర్టర్, సిటీ కేబుల్ విలేకరి దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులైనారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈదులగూడకు చేరుకొని, భాస్కర్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస రావు, ఎండి. షోయబ్, పల్నాటి జానకి రెడ్డి, తిరందాస్ విష్ణు, పునాటి లక్ష్మీనారాయణ, నల్లగంతుల నాగభూషణం, సుదీర్ కుమార్, గణేష్, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్య నేరం..


## ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవు:సి డి పి ఓ ప్రదీప




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ ప్రదీప హెచ్చరించారు శనివారం మండలంలోని నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధానో పాధ్యాయురాలు తులసికుమారి ప్రారంభించారు ఈ సందర్భంగా నెత్తకుప్పం గ్రామ వీధుల్లో అంగన్వాడీ కార్యకర్తలతో వారు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆమె బాల బాలికల హక్కుల గురించి వివరించారు గుడ్ టచ్, స్పర్శ క్రియ సంరక్షణ, కిషోర్ వికాసం, పోషణ కార్యక్రమాల గురించి చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, అంగనవాడి టీచర్లు నీలాదేవి,సరళ,దేవిక, మునెమ్మ , విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్న ఎస్ ఐ రవీంద్ర

## ఐదుగురికి వద్ద ఉన్న 7100 రూపాయలు స్వాధీనం



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లా ఎస్ పి తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం కర్లపాలెం ఎస్ ఐ రవీంద్ర మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసంగిక కార్యక్రమాలకు తావు లేకుండా నిఘా చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిధిలో కోడి పందేలు, పేకాట వంటి జూదాలకు సంబంధించి ప్రత్యేక నిఘా పెట్టిన ఆయన కర్లపాలెం సమీపం లోని రాళ్ళ చెరువు వద్ద పేకాట స్థావరాల పై మెరుపు దాడిచేసి అక్కడ పేకాట ఆడుతున్న 5మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 7100 నగదు స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదుచేసినట్లుగా కర్లపాలెం ఎస్ ఐ రవీంద్ర తెలిపారు. మండలపరిధిలో ఎవరు సరే ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించమని కర్లపాలెం ఎస్ ఐ రవీంద్ర అన్నారు. ఆయన వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

# మరణంలోనూ మానవత్వాన్ని చూపిన భాస్కరుడు



**నేటిసాక్షి జర్నలిస్ట్, కందుకూరి** సుదర్శన్ సిటీ కేబుల్ భాస్కర్ గా ప్రజలందరికీ సుపరిచితుడై టీవీ5 విలేఖరిగా సమాజంలో ఉన్నటువంటి అనేక దురాచారాలను వెలికితీస్తూ తన కలం ద్వారా గలం ద్వారా వివిధ ప్రచార అస్త్రాలను తయారు చేయడంలో పేరుందిన దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు. కొన్ని ఏళ్లుగా జర్నలిజం వృత్తినే నమ్మకుని జీవితాన్ని కొనసాగించారు. తన గలం ద్వారా ఇతరులను ఆకట్టుకునే నైపుణ్యం కలిగిన భాస్కర్ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కు పాఠశాలలకు, వ్యాపార వర్గాలకు నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలకు కావలసిన వాయిస్ ను తనదైన శైలిలో అందిస్తూ ప్రజలందరికీ సుపరిచితుడైనాడు. మొదటినుండి సామాజిక భావాలు కలిగిన దండ భాస్కర్ మరణంలోనూ మానవత్వాన్ని చాటుకుని తన రెండు కళ్ళను దానం చేశాడు. విధి వంచించి చిన్నతనంలోనే అకాల మరణం సంభవించడం చాలా బాధాకరమని భాస్కర్ మరణం పత్రిక లోకానికి తీరని లోటని జర్నలిస్టు సంఘాలు తమ సంతాపాన్ని తెలియజేశాయి.

# ఆర్థిక సాయం అందజేత

## అందజేస్తున్న బాపట్ల ఆటో యూనియన్ కమిటీ సభ్యులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ఆటో డ్రైవర్ కు ఏమైనా సమస్య ఉంటే పరిష్కారం చేసేందుకు ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకున్నాము అని అన్నారు. ఇందులో భాగంగా నే గత కొన్ని సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ కుటుంబానికి సాగిస్తున్నారు. బాపట్ల ఉప్పరపాలెం చెందిన నరసింహారావు ఆగష్టు 28 న మరణించారు. ఈయన యూనియన్ లో ఈ విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి బాపట్ల పాత బస్టాండ్ ఆటో యూనియన్ తరపున మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. అంతేకాకుండా వారికి ఇబ్బంది ఉన్న మిత్రులుగా యూనియన్ సభ్యులుగా ఎప్పుడూ సహకారాలు అందిస్తామని ఆటో కార్మికుడు మాటిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆటో ప్రెసిడెంట్ కర్రీ శ్రీనివాసుతో పాటు ఆటోడ్రైవర్లు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు..

# పండగ పూట విషాదం

## వేంపేటలో ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో పండగ పూట విషాదం చోటుచేసుకుంది. మెట్ పల్లి మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన దుంపల రాజు (28) అనే యువకుడు దురదృష్టవశాత్తూ ఆర్టీసీ బస్సు ఢీ కొని మృతిచెందాడు. స్థానికులు పేర్కొన్న వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం రాజు రోడ్డుపై వెళ్తుండగా బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న మెట్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలసిన..

## చాకలి యాదయ్య



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ....** సెప్టెంబర్.. 06 : పటిష్టమైన నాయకత్వంతో అకుంఠిత దీక్షాదక్షతలతో మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న ప్రజా నాయకుడు,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న ప్రజా నాయకుడు,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

## దేవరకద్ర యం పి డి ఓ శ్రీనివాస రావు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6 :** సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది దేవరకద్ర మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు అన్నారు మండల విద్యాధికారి పి.బలరాం అధ్యక్షతన శనివారం దేవరకద్ర లోని యం పి డి ఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి యం పి డి ఓ శ్రీనివాస రావు, యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్ యం లు నాగేంద్రమ్మ, రమేశ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యం పి డి ఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవడం అభినందనీయం అన్నారు. మండల స్థాయి లో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన 18 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి పురస్కారాలు ప్రదానం చేయడం గొప్ప విషయం అన్నారు. యం ఈ ఓ బలరాం మాట్లాడుతూ విద్యా భివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. స్కూలు కాంప్లెక్స్ హెచ్ యం లు నాగేంద్రమ్మ,రమేశ్ లు మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ సర్వేపల్లి పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం అభినందనీయం అన్నారు. అవార్డు గ్రహీతలు రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహించి విద్యాభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కోరారు . అనంతరం మండల స్థాయిలో ఎంపికైన 18 మంది ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపిక లతో సత్కరించి పురస్కారాలను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ యం లు రామ లింగం, కె కె శ్రీనివాస్, బద్రియ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చారెడ్డి, అశ్విని చంద్రశేఖర్ , శ్రీనివాస్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, వేణుగోపాల్, శంకర్, సృజన, అజయ్, అబ్దుల్ సలాం, యం ఆర్ సి సిబ్బంది చంద్ర శేఖర్ గౌడ్, శారద, రాధిక, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 6 :** నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రంలో, వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను శనివారం లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడమే కాకుండా వారికి లాంచనంగా గృహప్రవేశాలు కల్పించారు. రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, తూడి మెఘా రెడ్డి లతో కలిసి ఆయన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పేదవాడి చిరకాల కోరిక సొంత ఇంటి కల నిజం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడతగా ఈ రెండు జిల్లాల్లో గృహప్రవేశాలు కల్పించామని వచ్చే ఏప్రిల్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వాగ్దానం నిలబెట్టుకున్నామని ఆయన వెల్లడించారు. ప్రజా సంక్షేమము అభివృద్ధి రెండింటిని జోడెద్దులుగా సమానంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడంలో తమ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదవారి చిరకాల కోరిక ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టిందని రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేశామన్నారు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చామన్నారు. దేవరకద్రలో 1900 ఇండ్లు వివిధ దశాల్లో ఉన్నాయని 100 నుండి 120 ఇండ్లు పూర్తికావచ్చినట్లు మంత్రి వెల్లాలించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో లక్ష నుండి 1,50,000 ఇండ్లు నిర్మించిన పది లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి ,కానీ ,10 సంవత్సరాల కాలంలో 94 వేల ఇండ్లు కూడా టెండర్లు పిలిచి 74 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఓట్ల కోసం పార్టీల కోసం కాకుండా పేదల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రి శ్రీహరి లు మాట్లాడుతూ 6 గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాలమూరు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు అంతా భాగస్వామ్యం కావాలన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వనపర్తిని దత్తత తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని ఆ మాట ప్రకారమే నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే వెయ్యి కోట్ల నిధులు ఇచ్చారని, మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి మెగా రెడ్డి జిల్లా కలెక్టర్లు విజయేంద్ర బోయి , ఆదర్శ సురభి, అదనప కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్ , ఏనుగు నరసింహారెడ్డి , గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ నేత్రాలను నేత్ర దానం చేసిన కుటుంబ సభ్యులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ కు చెందిన టీవీ5, సిటీ కేబుల్ జర్నలిస్ట్ దండ భాస్కర్ శుక్రవారం గుండెపోటుతో సిటీ కేబుల్ కార్యాలయంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ డైమండ్ నేత్ర బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ సంఘసేవకర్త డాక్టర్ జడి రాజుతో కలిసి, ఈదులగూడ లోని వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి అంగీకారంతో నేత్రాలను సేకరించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు తమ కుటుంబ పెద్దను కోల్పోయామని బాధలో కూడా మా మాట విని నేత్రదానానికి అంగీకరించినందుకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం ఎంతో విలువైనదని ఒక వ్యక్తి నుండి నేత్రాలను సేకరించి చూపులేని ఇద్దరికీ కంటి చూపు ప్రసాదించవచ్చని మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ అన్నారు. అనంతరం టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్ నేత్రదాత నేత్రాల నుండి కార్నియాను తీసుకొని హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ కు పంపించడం జరిగిందని తెలిపారు. శనివారం జర్నలిస్ట్ దండ భాస్కర్ అంతిమయాత్రలో లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ పాల్గొని, భౌతికాయానికి నివాళులర్పించారు. ఆయనతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్ట్ దండ భాస్కర్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణంలో వార్తల సేకరణలో చురుకుగా పాల్గొని వార్తలను తనదైన శైలిలో ప్రజెంటేషన్ చేయగల గొప్ప రిపోర్టర్ అని కొనియాడారు. సిటీకేబుల్ లో న్యూస్ రీడర్గా పట్టణంలోని ప్రతి ఒక్కరికి సుపరిచితుడని ఆయన అన్నారు. జర్నలిస్ట్ దండ భాస్కర్ మృతి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తిలకపల్లి రవి మరియు కుటుంబ సభ్యులు అరుణ్ శ్యామ్ సాయిధత్ సహస్ర తదితరులు పాల్గొన్నారు.